

మంగ సురేఖను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

జాతీయ స్థాయి పోటీలకు సురేఖ ఎంపిక

ఎల్లారెడ్డి, జనవరి 8 : నాగిరెడ్డిపేట మండలం బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మంగ సురేఖ జాతీయస్థాయి లాంగ్ జంప్ పోటీలకు ఎంపికైనట్లు స్థానిక జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను స్థానిక ప్రజాప్రతినిధులు పాఠశాల ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజదాస్, మాజీ సర్పంచ్ సాయిలు పాల్గొన్నారు.

ప్రతినెలా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించాలి

నిజాంసాగర్, జనవరి 8: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం కాంప్లెక్స్‌స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు హెచ్ఎంలు మాట్లాడారు. ప్రతి మూడో శనివారం పేరెంట్–టీచర్స్ మీటింగ్ ఏర్పాటుచేసి వందశాతం తల్లిదండ్రులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని పేరెంట్స్ ముందు ప్రదర్శించేలా చూడాలని సూచించారు. తొలిమెట్టు, లైబ్రరీ పీరియడ్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో కాంప్లెక్స్ హెచ్ఎం రాంచందర్, సెక్రటరీ భాస్కర్‌గౌడ్, నోడల్ అధికారి అమర్‌సింగ్, అచ్చంపేట పాఠశాల హెచ్ఎం వెంకట్రాంరెడ్డి, సీఆర్పీలు నర్సింహులు, శ్రీధర్‌కుమార్, వరలక్ష్మి పాల్గొన్నారు.

చెరువునుంచి సాగునీటి విడుదల

అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు తూము నుంచి నీటిని విడుదల చేస్తున్న గ్రామస్తులు

సదాశివనగర్, జనవరి 8 : మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు కింద సాగు చేస్తున్న పంటల కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, వీడీసీ సభ్యులు సోమవారం నీటిని విడుదల చేశారు. ఈ చెరువు ద్వారా అడ్లూర్ ఎల్లారెడ్డి, రంగంపేట్, పోసానిపేట్, గొల్లపల్లి, ఇస్రోజివాడి, అడ్లూర్ గ్రామాలకు సాగునీరు అందుతుందని, రైతులు నాట్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పైడి జానకీ జనార్దన్, వీడీసీ చైర్మన్ ఎడ్ల నర్సింహులు, ఎంపీటీసీలు రేణుకా నర్సింహులు, లక్ష్మీ రాజలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధిరాములు, నాయకుడు బాల్‌రాజు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో వెంకటేశం, ఎస్సీ, ఎస్టీ సంఘ బాధ్యులు

ఎల్లారెడ్డి, జనవరి 8 : ఎల్లారెడ్డి మండల ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఈవో వెంకటేశం సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వెంకటయ్య, నాయకులు సవాయి సింగ్, కన్నీరాం, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం తనిఖీ

పిట్లం, జనవరి 8: మండలంలోని కిష్టాపూర్ గ్రామ పంచాయతీని ఎంపీడీవో వెంకటేశం సోమవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలని, గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీరు, నర్సరీలో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఏపీవో శివకుమార్, జీపీ కార్యదర్శి గులాం హుస్సేన్ ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకం పునఃప్రారంభం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 8: మండలంలోని కళ్యాణి జడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని సోమవారం పునఃప్రారంభించినట్లు ఎంఈవో వెంకటేశం తెలిపారు. కొన్ని నెలలుగా ఏజెన్సీ నిర్వాహకులు లేకపోవడంతో విద్యార్థులకు భోజనాన్ని అందించలేకపోయామని చెప్పారు. ఇక నుంచి మధ్యాహ్న భోజన పథకం ప్రతిరోజూ కొనసాగుతుందని తెలిపారు. ఎంఈవో వెంట హెచ్ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, ఏజెన్సీ నిర్వాహకులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంఈవో వెంకటేశం

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED TEACHERS

★Wanted Teacher's to teach Abacus English, Maths, Physics, Social & Lady Accountant Nursery to X -Std E/M Only Contact : 83095 82476.
NTZ-324502

CHANGE OF NAME

★I, ODDEM SOUJANYA D/o. ODDEM LIMBANNA H.No.1-10/1, Narayanpet, (M) Jakranpally, (D) Nzb. Changed my Surname/ Name As THAMBURI NAVANITHA W/o.THAMBURI KRANTHI
NTZ-318895

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అయోధ్య రాముడి పూజిత అక్షింతల పంపిణీ

కామారెడ్డిలో శ్రీరామ జన్మభూమి అక్షింతలు పంపిణీ చేస్తున్న సభ్యులు

ఎల్లారెడ్డి పట్టణ ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ తీస్తున్న కల్యాణి గ్రామస్తులు

పెద్ద కొడప్‌గల్/గాంధారి/డోంగ్లీ/ఎల్లారెడ్డి రూరల్/కామారెడ్డి/బీబీపేట్/బాన్సువాడ రూరల్/బాన్సువాడ టౌన్, జనవరి 8: అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతలను రామ జన్మభూమి తీర్థక్షేత్ర సంస్థ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా భక్తులకు పంపిణీ చేస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం పలు గ్రామాల్లో అక్షింతలతో శోభాయాత్రలు నిర్వహించారు. పెద్ద కొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గడప గడపకూ అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివురాం తదితరులు పాల్గొన్నారు. గాంధారి మండలం గండివేట్, మేడిపల్లి, గుడివెనుక తండా, మాతు సంగెం, గుర్జాల్, జువ్వాడీ గ్రామాల్లో అక్షింతలను పంపిణీ చేశారు. గండివేట్ హనుమాన్ ఆలయంలో గ్రామస్తులు హనుమాన్ చాలిసా పారాయణం చేశారు. మేడిపల్లి సర్పంచ్ నారయణ, ఎంపీటీసీ సారికా శ్రీనివాస్, బండారి పరమేశ్, ఇంద్రాగౌడ్, రమేశ్, ప్రవీణ్‌గౌడ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. డోంగ్లి మండలంలోని మహాదన్‌హిప్పర్గా గ్రామంలో రాముడి పూజిత లక్షింతలను ఊరేగించి గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకట్‌పాటిల్, రామ్‌పాటిల్, గంగాధర్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడి పట్టణంలో సోమవారం కళ్యాణి, మీసన్‌పల్లి గ్రామాలకు చెందిన భక్తులు అక్షింతలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కామారెడ్డిలోని 47వ వార్డులో అయో ధ్య శ్రీరాముని అక్షింతలను అందజేశారు. కార్యక్రమం లో 47వ వార్డు కౌన్సిలర్ గెరింగంటి స్వప్న లక్ష్మీనారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట్ మండలం మాందాపూర్‌లో ఇంటింటికీ వెళ్లి అక్షింతలను, రామమందిరం ఫొటోలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, శ్రీరామ జన్మభూ మి తీర్థ కమిటీ సభ్యులు, పలు పార్టీల నాయకులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అయోధ్య రామ పూజిత అక్షింతల శోభాయాత్రను సోమవారం బాన్సువాడ మండలంలోని పులికుచ్చ తండా గ్రామంలో అయోధ్య రామ పూజిత అక్షింతల శోభాయాతను గ్రామస్తులు నిర్వహించారు. సర్పంచ్ పీర్‌సింగ్, గ్రామపెద్దలు పాల్గొన్నారు. అయోధ్యలో 15 రోజులపాటు అక్కడే ఉండి రామాయణ పారాయణం చేస్తున్నట్లు బాన్సువాడ గాయత్రి ఆశ్రమం పీఠాధిపతి సుదర్శన దండి స్వామీజీ ప్రకటనలో తెలిపారు. ఇంత గొప్ప కార్యక్రమంలో భాగస్వామి కావడం తన అదృష్టమని అన్నారు.

బాన్సువాడలో విద్యార్థి, హిందూ సంఘాల ఆందోళన

పాఠశాలను తనిఖీ చేస్తున్న మండల విద్యాశాఖాధికారి నాగేశ్వర్ రావు

బాన్సువాడ టౌన్, జనవరి 8: పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో మతపరమైన బోధనలు చేస్తున్నారని ఆరోపిస్తూ ఎంఈవో కార్యాలయం ఎదుట సోమవారం విద్యార్థి, హిందూ సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. పాఠశాలలో మతపరమైన బోధనలు చేయడం, ఇతర మతాలను కించపరిచేలా మాట్లాడడమే కాకుండా ఈ విషయంపై అడిగిన హిందూ సంఘాల నాయకులపై తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మత బోధన చేస్తున్న సదరు ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకొన్న ఎంఈవో నాగేశ్వర్‌రావ్ సంబంధిత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరిగిన మత ప్రచారంపై సమగ్ర విచారణ చేపట్టి ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తానని తెలిపారు. అన్యమతాలను కించపరిచేలా మాట్లాడడం నేరమని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండల విద్యాశాఖ సిబ్బంది నర్వ శ్రీనివాస్, విద్యార్థి, హిందూ సంఘాల నాయకులు గంగారెడ్డి, హన్మాండ్లు, రవీందర్‌గౌడ్, శ్రీకాంత్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు బాన్సువాడలో జాబ్ మేళా

బాన్సువాడ టౌన్, జనవరి 8 : బాన్సువాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్‌లో ఇంటర్ ఎంపీసీ, ఎంఈసీ పూర్తి చేసిన, చేయబోతున్న విద్యార్థులు అర్హులన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థ నిర్వహిస్తున్న టెక్‌బీ ప్రోగ్రాం కోసం ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనేవారు ఆధార్, పది, ఇంటర్ స్టడీ సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకురావాలని సూచించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ జాబ్ మేళా కొనసాగుతుందని తెలిపారు. పూర్తి వివరాలకు హెచ్ సీఎల్ ప్రతినిధి 9493553821, 8074065803 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

12 నుంచి ఏబీవీపీ యువజన వారోత్సవాలు

కామారెడ్డి, జనవరి 8 : ఏబీవీపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 12 నుంచి 20వ తేదీ వరకు ఏబీవీపీ యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 12 స్వామి వివేకానంద, 23న సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఈ యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా శ్రీసరస్వతి శిశు మందిర్‌లో కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రహరీ నిర్మాణానికి కొలతల పరిశీలన

దోమకొండ, జనవరి 8 : మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ప్రహరీ నిర్మాణానికి కొలతలను ఆర్టీసీ డీఎం ఇందిరా, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్టీసీ నిధులు రూ.29 లక్షలతో దోమకొండ బస్టాండ్ మరమ్మతులతోపాటు ప్రహరీ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఐరేని నర్సయ్య, సర్పంచ్ అంజలి శ్రీనివాస్, పున్న లక్ష్మణ్, అబ్రబోయిన రాజేందర్, సుధాకర్, షమీ, కిషన్‌రెడ్డి, చిలుకయ్య, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

రేపు సర్పంచుల రౌండ్ టేబుల్ సమావేశం

భిక్కనూరు, జనవరి 8 : హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఈ నెల 10వ తేదీన (బుధవారం) రాష్ట్రస్థాయి సర్పంచుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు, జంగంపల్లి సర్పంచ్ నర్సింహులుయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ కార్యక్రమానికి వ్యవస్థాపక అధ్యక్షుడు భూమన్న యాదవ్, ప్రొఫెసర్ కోదండరాం, వేణుగోపాల్ హాజరవుతున్నారని తెలిపారు.

ఘనంగా మల్లన్న జాతర

మల్లన్న స్వామి కల్యాణం జరిపిస్తున్న పూజారులు

కామారెడ్డి, జనవరి 8 : పట్టణ పరిధిలోని దేవునిపల్లిలో సోమవారం మల్లన్న జాతరను ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అగ్ని గుండాలు, మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంగళవారం బోనాలు, ఒడి బియ్యం, ఎడ్ల బండ్ల ప్రదర్శన తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. వేడుకల్లో కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు..

మాచారెడ్డి, జనవరి 8 : పాల్వంచ మండలంలోని మంథనిదేవునిపల్లి గ్రామంలో సోమవారం చక్రతీర్థంతో మల్లన్న ఉత్సవాలు ముగిసినట్లు సర్పంచ్ కొత్త అరవింద్ తెలిపారు. రెండు రోజులపాటు ఉత్సవాలకు హాజరైన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

సదాశివనగర్, జనవరి 8 : బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని గోర్‌సేన్ జిల్లా అధ్యక్షుడు దేవీసింగ్ రాథోడ్ డిమాండ్ చేశారు. మండలంలోని వజ్జపల్లి తండాలో ఆయన మాట్లాడారు. బంజారాల అభ్యున్నతికి సేవాలాల్ మహరాజ్ ఎంతో కృషి చేశారని, ఏటా ఫిబ్రవరి 15న ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు.

నేటి నుంచి గీతాజ్ఞాన యజ్ఞం

సదాశివనగర్, జనవరి 8 : మండలంలోని లింగంపల్లి శివారులోని శ్రీకృష్ణ మందిరంలో నేటి (మంగళవారం) నుంచి మూడు రోజులపాటు విశ్వశాంతి గీతాజ్ఞాన యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆలయ పీఠాధిపతి మచాలే బాబా సోమవారం తెలిపారు. ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యేలు మదన్ మోహన్‌రావు, కాటిపల్లి వెంకట రమణారెడ్డి, కలెక్టర్ జితేశ్ వీ పాటిల్, ఎస్పీ సింధూశర్మ హాజరవుతారని పేర్కొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గర్భిణికి రక్తదానం

రామారెడ్డి, జనవరి8 : మండల కేంద్రానికి చెందిన యువకులు నేరెళ్ల నాగరాజు, తోట సంతోష్ ఓ గర్భిణికి సోమవారం రక్తదానం చేశారు. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన ఓ గర్భిణికి రక్తం అవసరం ఉందని తెలిసిన వెంటనే జిల్లాకేంద్రానికి వెళ్లి రక్తం అందించారు.

నర్సరీ పరిశీలన

ఎల్లారెడ్డి, జనవరి 8 : నాగిరెడ్డిపేట మండలం పోచారం గ్రామ శివారులో నిర్వహిస్తున్న హరిత హారం నర్సరీని స్థానిక జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్ల నూతన కమిటీ ఎన్నిక

గాంధారి, జనవరి 8: మండలంలోని ఫొటో, వీడియోగ్రాఫర్ల నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నల్లగారి నవీన్ రెడ్డి, కార్యదర్శిగా శేఖర్, క్యాషియర్‌గా కమ్మరి సంతోష్, కుటుంబ భరోసా ఇన్‌చార్జిగా అనూక్‌ను నియమించారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు సురేశ్‌రావు, ప్రభు, వెంకటి, రమేశ్, రాజేశ్, నవీన్ పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

ఎల్లారెడ్డి, జనవరి 8 : పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో భక్తులకు నాగిరెడ్డిపేటకు చెందిన డాక్టర్ సృజన్ కుమార్ సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అయ్యప్ప మాలధారులు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

గాంధారి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీవో సతీశ్

'ప్రజాపాలన' డాటా ఎంట్రీ ముమ్మరం

గాంధారి/డోంగ్లి/బిచ్కుంద, జనవరి 8: గత నెల 28 నుంచి ఈ నెల 6 వరకు నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన డాటా ఎంట్రీని ముమ్మరం చేశారు. గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసీల్, ఐకేపీ కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. డాటా ఎంట్రీని ఎంపీడీవో సతీశ్ సోమవారం పరిశీలించారు. మండలంలో మొత్తం 15వేల 61 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. ఇప్పటివరకు మూడు వేల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెలిపారు. డోంగ్లీ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. మండలవ్యాప్తంగా మొత్తం 5,880 దరఖాస్తులు వచ్చాయని ఎంపీవో వెంకటనర్సయ్య తెలిపారు. బిచ్కుంద మండల ప్రజా పరిషత్, తహసీల్, ఐకేపీ, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కంప్యూటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నారు. డాటా ఎంట్రీ ప్రక్రియను ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో మహబూబ్ పరిశీలించారు. మొత్తం 21 మంది ఆపరేటర్లతో దరఖాస్తులను ఎంట్రీ చేయిస్తున్నామని చెప్పారు.

రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్‌డ్యాం

కాటేపల్లి గ్రామంలో చెక్‌డ్యాం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సర్పంచ్ విఠల్

పెద్ద కొడప్‌గల్, జనవరి 8: మండలంలోని కాటేపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్‌డ్యాం నిర్మాణానికి సర్పంచ్ విఠల్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పి.రాజు మాట్లాడుతూ.. చెక్‌డ్యాం నిర్మాణంతో 40మంది రైతులకు చెందిన సుమారు వంద ఎకరాలకు సాగునీరు, జీవాలకు తాగునీరు అందడంతోపాటు భూగర్భ జలాలు వృద్ధిచెందుతాయని వివరించారు. రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు ఆధునిక వ్యవసాయం, సేంద్రియ ఎరువులు, కూరగాయలు, పండ్లతోటల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పేదలు ఆర్థికాభివృద్ధి సాధించేలా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధికారి వీరేశం, మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, శంకర్, హన్మాండ్లు, పాల కేంద్రం ప్రతినిధి చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గొండేశ్వర్ విగ్రహావిష్కరణ

నిజాంసాగర్, జనవరి 8: జుక్కల్ మండలకేంద్రంలో కురుమ కులస్తుల ఆధ్వర్యంలో బొమ్మ గొండేశ్వర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ కుల పెద్దలతోపాటు బీఆర్ఎస్ నాయకులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కురుమ సంఘ అధ్యక్షుడు ఖండుగొండ, ఉపాధ్యక్షుడు శంకర్‌గొండ, సొసైటీ చైర్మన్ శివానంద్, నాయకులు నీలూపటేల్, సాయాగౌడ్, సర్పంచ్ రాములుసేట్, రాజూపటేల్, ముదిరాజ్ సంఘ అధ్యక్షుడు భూమన్న, మాజీ ఎంపీపీ బసంత్‌రావు పటేల్, ఉప సర్పంచ్ భానూగౌడ్, పెద్ద ఏడ్గి సర్పంచ్ వినోద తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్‌లో బొమ్మ గొండేశ్వర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నినాదాలు చేస్తున్న కురుమ కులస్తులు, బీఆర్ఎస్ నాయకులు

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 8: ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదికను మంగళవారం నిర్వహించనున్నట్లు ఏఈ సత్యనారాయణగౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి సబ్ డివిజన్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, వినియోగదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

రేపటి నుంచి కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్

నిజాంసాగర్, జనవరి 8 : మహ్మద్‌నగర్ మండలం కొత్తాబాదిలో ఈ నెల 10 నుంచి ఐదు రోజులపాటు కేపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్లు శ్రీను, జీవన్, షాదుల్, నాని, నాగిరెడ్డి, సాయిరాం, కళ్యాణ్, యూనుస్, వసంత్ తెలిపారు. టోర్నమెంట్ నిర్వహణకు సిద్ధం చేస్తున్న గ్రౌండ్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టోర్నమెంట్‌లో సుమారు 40 టీములు పాల్గొంటున్నాయని చెప్పారు. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌తోపాటు టోర్నమెంట్ విన్నర్ జట్టుకు రూ.30వేలు, రన్నర్ జట్టుకు రూ.20వేల నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

బోర్‌వెల్ వాహనం ఢీకొని విద్యార్థి మృతి

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 8: బోర్‌వెల్ వాహనం ఢీకొని ఇంటర్ విద్యార్థి మృతిచెందిన ఘటన ఎల్లారెడ్డి మండలం జంగమాయిపల్లి గ్రామంలో చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి అక్కం బాలరాజు(18) తన తమ్ముడిని మత్తమాల పాఠశాలలో వదిలి ఇంటికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో జంగమాయిపల్లి శివారులోని మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న బోర్‌వెల్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బాలరాజు అక్కడి కక్కడే మృతిచెందాడు. విద్యార్థి మృతితో గ్రామంతోపాటు ఎల్లారెడ్డి మోడల్ కళాశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వాగులో పడి మహిళ మృతి

ఎల్లారెడ్డి, జనవరి 8 : లింగంపేట మండలం కోర్పోల్ గ్రామానికి చెందిన కళ్లు సుప్రజ (22) స్థానిక పెద్దవాగులో పడి మృతి చెందినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. సుప్రజ తల్లిదండ్రులు ఆదివారం బంధువుల ఇంటికి వెళ్లారని, మూర్ఛ వ్యాధి ఉన్న ఆమె.. పొలానికి వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.